

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు పలు పరిసర ప్రాంతాల్లో సోమవారం భూకంపం సంభవించింది. తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో ప్రకంపనలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తెల్లవారుజాము కొద్ది సెకన్ల పాటు భూమి కంపించింది.

- రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు
- అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోడీ హెచ్చరిక

# ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు

2వ పేజీలో...

వారంతా గాంధీ వారసులని ప్రపంచానికి తెలుసు

జాతీయ కాంగ్రెస్ ఓబీసీ ఛైర్మన్ అజయ్ సింగ్ యాదవ్

సీఎం రేవంత్ ను అభినందించిన అజయ్

# సోనియా కుటుంబం ముమ్మాటికీ హిందువులే

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: గాంధీ కుటుంబానికి రాహుల్, ప్రియాంకలు వారసులని, వారు పక్కా హిందువులని జాతీయ కాంగ్రెస్ ఓబీసీ ఛైర్మన్ అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. రాహుల్ కుల, మతాలపై విమర్శలు వస్తున్న వేళ ..వారు పక్కా హిందువులేనని సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమక్షంలో స్పష్టం చేశారు. జై బాపు, జై సంవిధాన్ ప్రోగ్రాం కోసం ఇక్కడికి వచ్చానని, సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేశారు.. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందని జాతీయ కాంగ్రెస్ ఓబీసీ ఛైర్మన్ అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. కులగణన సిటీ స్కాన్ లాంటిదని, 46శాతం బీసీ లకు లోకల్ బాడీ ఎన్నికల్లో అమలు చేస్తోందన్నారు.

# ఉమ్మడిగా కృషి చేస్తేనే గెలుపు



-ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలి

-కూటమి నేతలకు చంద్రబాబు సూచనలు

2వ పేజీలో...

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లలో ఉమ్మడిగా నాయకులు పనిచేయాలని సిం చంద్బాబు కూటమి నేతలకు సూచించారు. దీనికి ఎక్కువ సమయం లేదని, మూడు పార్టీల నాయ కులు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రతి ఎన్నికా పరీక్షలాంటిదేనని కూటమి అభ్యర్థులు గెలిచి తీరాలన్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చి మగోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో చంద్రబాబు ఆదివారం టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టెలిగ్రాం బాట్‌లో క్యాంపెయినింగ్ వివరాలు నమోదు చేయని వారి పేర్లు చదివి వినిపించారు.

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్యరా కుండా చూడాలని సాగు,తాగునీ టిపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీచేశారు. ఎండాకాలంలో ఎక్కడా తాగు,సాగునీటి సమస్య రావొద్దని..ప్రణాళిక ప్రకారం అధికారులు ముందుకెళ్లాలని ఆదేశించారు. ఎండలు పెరిగే కొద్దీ గడ్డు పరిస్థితులు తలెత్తుతాయి..రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయికెళ్లి పరిస్థితులను అంచనా వేయాలని చెప్పారు.

- క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించాలి
- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశాలు



# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

2వ పేజీలో...

# ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం



దండలు మార్చుకున్నకెసిఆర్ దంపతులు

గజ్వేల్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: గజ్వేల్‌లో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఓ పెళ్లికి హాజరైన కెసిఆర్ దంపతులకు అక్కడ అనుకోని ఘటన ఎదురయ్యింది. సోమవారం కెసిఆర్ బర్త్‌డే కావడంతో నిర్వాహకులు దండలు తెచ్చి ఇవ్వడంతో కెసిఆర్ దంపతులు పరస్పరం మార్చుకున్నారు. ఇకపోతే కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్ కు అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో పాలు పలువురు కీలక నేతలు కేసీఆర్ ను కలవడానికి వచ్చారు. కేసీఆర్ ను కలిసి బర్త్ డే విషెస్ చెప్పారు. భారీగా తరలివచ్చిన అభిమానులకు కేసీఆర్ ఫామ్ హౌస్ బాల్కనీ నుంచి అభివాదం తెలిపారు. కేసీఆర్ ఇవాళ ఫిబ్రవరి 17న 71వ పుట్టిన రోజు జరుపుకుంటున్న సంగతి తెలిసిందే.. కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ గా బర్త్ డే విషెస్ చెప్పారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మంత్రి పొన్నం, ఏపీ డిప్యూటీ సీఎం పవన్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్, మంత్రి నారా లోకేష్ కేసీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో కూడా కేసీఆర్ బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు బీఆర్ఎస్ నేతలు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,కార్యకర్తలు పాల్గొన్నారు. హరీశ్ రావు, కేటీఆర్,తలసాని పలువురు నేతలు 71 కిలోల కేక్ కట్ చేశారు.

కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా

# పుట్టడం నా అదృష్టం



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2వ పేజీలో...



2వ పేజీలో...

ప్రధాని మోదీ, ముకేశ్ అంబానీపై

# ర్యాపిడ్ ఫైర్ ప్రశ్న..

నీతా అంబానీ సమాధానం



2వ పేజీలో...

శ్రీశైలంలో 19 నుంచి

# శివరాత్రి బ్రహ్మోత్సవాలు

సిఎం చంద్రబాబును ఆహ్వానించిన ఆలయ అధికారులు

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: శ్రీశైలం శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 19 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు మొదలు కానున్నాయి. బ్రహ్మోత్సవాల కోసం దేవాలయ అధికారులు అన్ని ఏర్పాట్ల పూర్తి చేశారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానం అందించారు..



2వ పేజీలో...

నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: బీజేపీ వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆలస్యమైందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బిజెపి వల్ల తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా ఒక్క సమస్య కూడా తీరడం లేదన్నారు.బీఆర్ఎస్, బీజేపీలు నిరుద్యోగులను మోసం చేసే పార్టీలని.. పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. సోమవారం మంత్రి జూపల్లి నిజామాబాద్ జిల్లాలో పర్యటించారు.

# బిజెపితో తెలంగాణకు ఒరిగిందేమీ లేదు

పట్టభద్రులు కాంగ్రెస్‌కే ఓటాయాలి: మంత్రి జూపల్లి



మొదటిపేజీ తరువాయి...

పంటలు ఎండిపోకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు సీఎం రేవంత్. కొత్త రేషన్ కార్డులు జారీ, తాగు, సాగునీరు, ఇసుక అక్రమ రవాణాపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు.ప్రాజెక్టుల్లో నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.శ్రీశైలం,నాగార్జున సాగర్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు రేవంత్. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా చూడాలి.. దీని టెలిమెట్రీ విధానం అమలు చేయాలని ఆదేశించారు. టెలిమెట్రీ విధానానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లలో వెంటనే తనిఖీలు చేపట్టాలని సీఎం రేవంత్.. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులకు చెప్పారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

దింతో భయాందోళనలకు గురైన ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు అయింది. ఢిల్లీతోపాటు నోయిడా, గురుగాం ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూప్రంకపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ ఎక్స్ వేదికగా తెలిపింది. భూకంప కేంద్రం లోతు కేవలం 5 కిలోమీటర్లు మాత్రమేనని స్పష్టం చేసింది. కొన్ని సెకన్ల పాటు మాత్రమే భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన జనం ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. మంచం నుండి కిటికీ వరకు ప్రతిదీ కదలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దిల్లీ, నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత వేదికగా స్పందించారు. మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని... అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని, ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. భద్రతా చర్యలు పాటించాలని, పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'దిల్లీ, పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి. భద్రతా చర్యలు పాటించాలి. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ వెల్లడించారు.

# సోనియా కుటుంబం ముమ్మాటికీ హిందువులే

మొదటిపేజీ తరువాయి...

కులగణన వలన వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇది గేమ్ చేయింజర్ లాంటిదని, దేశంలో అన్ని రాష్ట్రాల్లో కూడా కులగణన చేయాలన్నారు. బీజేపీ రాజ్యంగం మీద దాడి చేస్తుందన్నారు అజయ్ సింగ్ యాదవ్. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం మీద దాడి చేస్తుంటే.. రాహుల్ గాంధీ ఒక్కడే ప్రతి పక్ష నేతగా బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తుండన్నారు. మోడీ, అమిత్ షా లో ఈడీ,సిబిఐలతో కాంగ్రెస్ నేతపై లతో దాడి చేస్తున్నారని, మహారాష్ట్ర, హరియాన ఎన్నికల్లో కాంగ్రెస్ బాగా పుంజుకుందన్నారు. అంతేకాకుండా.. ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపర్లు ముద్దు అనేది కాంగ్రెస్ నినాదం.. ఓబీసీ విద్యార్థులు ఎలాంటి స్కాలర్ షిప్ లు,నీట్ లో సీట్లు పొందలేక పోతున్నారు.. కేంద్ర ప్రభుత్వం క్రిమిలేయర్ ను ఎత్తి వేయాలన్నార. కాంగ్రెస్ ముస్లిం పార్టీ కాదని, 2011 లో కులగణన చేశారన్నారు. 2014 లో ఎందుకు పార్లమెంట్ లో బిల్ పెట్టలేదని ఆయన వ్యాఖ్యానించారు. అంతకుముందు ఆయన సిఎం రేవంత్‌ను కలిశారు. ఇదే సందర్భంగా భాజపా నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు తెస్తామని.. ఈ బిల్లును 9వ షెడ్యూల్‌లో పెట్టించే దమ్ముందా అని సంజయ్‌ను ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో జరిగిన ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. 'బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీని ఒప్పించే దమ్ముందా.. బండి సంజయ్ దేశవ్యాప్త కులగణనకు మోదీని అడిగే సత్తా ఉందా? దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా భవిష్యత్తు బీసీలదే. భాజపా, భారాసలు బీసీ నేతను సీఎంని చేయగలవా? బీసీ నేతను సీఎం చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు.

# కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం

మొదటిపేజీ తరువాయి...



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: కారణజన్ముడు కేసీఆర్ కొడు కుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని పేర్కొన్నారు. ఉద్యమం కోసం నడుం బిగిం చిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించా రన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు. కేసీఆర్ అంటే నాలుగుకోట్ల మంది ప్రజల భావోద్వేగం.. హరీశ్‌రావు కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది తల్లీబిడ్డల బంధమని తెలిపారు. 1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏండ్లని, అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడని చెప్పారు. వేల గంటల మేధోమథనం తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ కోసం అన్ని పదవులు త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతోమంది మేధావులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ను ఎన్నో రకాలుగా వేధించారని చెప్పారు. తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ మొండి పట్టుదలే కారణమని తెలిపారు.

# శ్రీశైలంలో 19 నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు

మొదటిపేజీ తరువాయి...



భ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు, పండితులు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సిఎంను కలిసి పత్రిక అందచేసి ఆహ్వానించారు. శ్రీశైలం మహాక్షేత్రంలో ఈనెల 19వ తేదీ నుంచి మార్చి 1 వరకు శివరాత్రి మహోత్సవాలు జరుగుతున్నాయని సీఎంకు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు.శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర రోడ్లు / భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, ఆలయ ప్రధాన అర్చకులు, పురోహితులు ఆహ్వానించారు. సోమవారం సచివాలయంలో మంత్రిని శ్రీశైలం ఆలయ ఈవో మర్యాదపూర్వంగా కలిసి.. బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం మంత్రికి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ పురోహితులు, వేద పండితులు.. వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మహా శివరాత్రిని పురస్కరించుకుని జరుగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆలయ ఈవోను అడిగి తెలుసుకున్నారు మంత్రి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే భక్తుల సౌకర్యార్థం తీసుకోవాల్సిన భద్రతా చర్యలు.. క్యూలైన్లలో రద్దీ నివారణ వంటి అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై ఆలయ ఈవోకు మంత్రి జనార్ధన్ రెడ్డి పలు సూచనలు చేశారు.

# బిజెపితో తెలంగాణకు ఒరిగిందేమీ లేదు

మొదటిపేజీ తరువాయి...



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ పోటీ చేయడం లేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం కుదరిందని.. ఇందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టలేదని ఆరోపించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బీసీ కుల గణనను విమర్శించే నైతిక హక్కు బీజేపీ, బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. తెలంగాణకు బీజేపీ వల్ల ఒరిగింది ఏమీ లేదని.. ఆ పార్టీ కేవలం మతాన్ని రెచ్చ గొట్టి రాజకీయ పబ్బం గడుపుతుందని విమర్శించారు. దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం గురించిన మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదన్నారు.

# ఉమ్మడిగా కృషి చేస్తేనే గెలుపు

మొదటిపేజీ తరువాయి...



వివరాల్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. 'ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు రోజూ పనిచేస్తున్నాం. వ్యవస్థల్ని గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమం ప్రారంభించాం. బ్రాండ్ ఏపీతో పెట్టుబడు లు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రూ.ఏడు లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. నైపుణ్యాభివృద్ధికి స్కిల్ సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిల్ని చెల్లిస్తున్నాం. వీటన్నింటినీ ప్రజలకు తెలియజేయండి. సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన దానికంటే ఎక్కువ మెజారిటీ రావాలి' అని చంద్రబాబు అన్నారు.

# ప్రధాని మోదీ, ముకేశ్ అంబానీపై ర్యాపిడ్ ఫైర్ ప్రశ్న..

మొదటిపేజీ తరువాయి...

ఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: తన భర్త ముకేశ్ అంబానీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురించి రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయం లో ఈనెల 15, 16 తేదీల్లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న నీతా అంబానీ.. అక్కడ జరిగిన ర్యాపిడ్ ఫైర్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కొన్ని ప్రశ్నలకు ఎంతో తెలివిగా సమాధానం ఇచ్చారు. ఇంటర్వ్యూలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముకేశ్ అంబానీ గురించి నీతా అంబానీకి ప్రశ్న ఎదురైంది. వీరిద్దరిలో మీకు ఎవరు గొప్ప అని నీతానిప్రశ్నించారు. దీనికిఆమె సమాధానం ఇస్తూ.. 'ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో దేశానికి చాలా మంచి జరుగుతోంది' అని తెలిపారు. ఇక తన భర్త ముకేశ్ అంబానీతో తన ఇంటికి మంచి జరుగుతోందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఇది చూసిన వారంతా నీతా ఎంతో తెలివిగా సమాధానం ఇచ్చారంటూ కామెంట్స్ చేస్తున్నారు. నీతా అంబానీకి అరుదైన గౌరవం: నీతా అంబానీకి అమెరికాలో అరుదైన గౌరవం లభించింది. దాతృత్వ, సామాజిక సేవా కార్యక్రమాలతో గ్లోబల్ ఛేంజ్ మేకర్‌గా నీతా అంబానీ నిలుస్తున్నారని మసాచుసెట్స్ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇందుకు గాను బోస్టన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మకమైన గవర్నర్ ప్రశంసాపత్రాన్ని నీతా అంబానీకి అందజేశారు. ఈ ప్రశంసా పత్రాన్ని ఆ రాష్ట్ర గవర్నర్ మౌరా హీలీ చేతులమీదుగా నీతా అంబానీ అందుకున్నారు.

# ప్రజల గుండెల్లోంచి కెసిఆర్‌ను తొలగించలేరు

## కెసిఆర్ బర్త్‌డే సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే

## ఫ్లెక్సీలుచించివేతపై మండిపడ్డ సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: కేసీఆర్ ఫ్లెక్సీలు, బ్యానర్లను మీరు చించేయొచ్చు కానీ.. ప్రజల గుండెల్లో నుంచి మాత్రం కేసీఆర్‌ను తొలగించలేరని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ బర్త్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. గత పదేండ్లలో ఏ నాయకుల ఫ్లెక్సీలను తాము చింపేయలేదని స్పష్టం చేశారు. కేసీఆర్ బర్త్ డే సందర్భంగా మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్లే గ్రౌండ్‌లో, చందన చెరువు కట్టపై ఆమె మొక్కలు నాటారు. అనంతరం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్‌కు భగవంతుడు నిండు నూరేళ్లు ప్రసాదించాలని ప్రార్థించారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ బొమ్మ కనిపిస్తేనే భయం వేస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమ నేతను రాష్ట్రంలో జీవించే హక్కు లేదని విమర్శించారని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చిల్లర మల్లర రాజకీయాలకు పాల్పడుతుందని ఆమె మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్‌పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. 14 సంవత్సరాలు ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు సుదీర్ఘ పరిపాలన ప్రజలకు అందించిన ఘనత ఆయనదే అని



అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలను ఒకతాటిపై తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేశ్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూపేశ్ గౌడ్, దీప్‌లాల్ చౌహాన్, అర్కల భూపాల్ రెడ్డి, శీను నాయక్, విజయలక్ష్మి, రామిడి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: ఇసుక అక్రమంగా తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కథలాపూర్ మండలం సిరికొండ గ్రామం మరియు కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామాల్లోని ఇసుక రీచ్ వాగులను ఆర్డీవో జివాకారెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిపితే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసు రెవెన్యూ మైనింగ్ రవాణా అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని అన్నారు. ఎక్కడైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు గుర్తిస్తే వెంటనే పోలీసులు బాధ్యులపై కేసులు నమోదు చేసి చర్య తీసుకోవాలన్నారు. సమన్వయంతో బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు అతి తక్కువ ధరకు ఇసుక అందుబాటులోకి రావాలని,నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, లైట్స్ ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ తో పాటు ఒకే ఎంట్రీ ఎగ్జిట్లను ఏర్పాటు చేయాలని, ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని అన్నారు. బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలోని శివారులో నిల్వ చేసి ఉన్న డంపు ఇసుక రిచ్ పరిశీలించారు. డంప్ చేసి ఉన్న ఇసుకను వెంటనే సీజు చేయాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో జీవకార్ రెడ్డి, తహసిల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం




రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఆయన తెలిపారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు




మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 71 వ జన్మదిన వేడుకలను జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ బిఅర్ఎస్ పార్టీ శ్రేణుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పద్మ మాట్లాడుతూ కేసిఆర్ ఆయురారోగ్యాలతో 100 సంవత్సరాలు జీవించాలని పునర్ వైభవంతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని తెలిపారు. అధికారం కోల్పోయిన కేసీఆర్ ను మళ్ళీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సమయతమవుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందని, పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: ప్రజావాణి అర్జీలకు వేగంగా పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా వినతులు పరిష్కరించాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు.హొ ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తుల వివరాలు.. రెవెన్యూ శాఖకు - 52, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ కు- 14, జిల్లా సంక్షేమ అధికారి, ఉపాధి కల్పన అధికారికి 6 చొప్పున, ఎంపీడీఓ కోనరావుపేటకు 4, జిల్లా వైద్యాధికారి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, డీఆర్ డీఓ, విద్యా శాఖకు మూడు చొప్పున, వ్యవసాయ శాఖ, సెస్, ఎస్పీ కార్యాలయం, ఎంపీడీవో తంగళ్లపల్లికి రెండు చొప్పున, అటవీ శాఖ, ఎస్డిసీ, ఆర్టీఓ, మైన్స్ ఏడీ, ఆర్ సీఓ, ఎక్సైజ్ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, మత్స్య శాఖ, జిల్లా పౌర సరఫరాల అధికారి, ఎంపీడీవో వీర్నపల్లి, చందుర్తి, వేములవాడ, గంభీరావుపేట బోయినపల్లికి ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, డీ.ఆర్డీ.ఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నిర్మాణ పనులను వేగవంతం

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి,ఫిబ్రవరి 17: ఎంఎన్ఆర్ఇజిఎస్ లో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు తదితర నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నరేగాలో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు తదితర నిర్మాణ పనుల ప్రగతి పై మండలాల వారీగా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గరిమా అగ్రవాల్ తో కలిసి డిఆర్డిఓ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదపు కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో మౌలిక వసతుల పెంపుదలకు చేపట్టిన సిసి రోడ్లు, మరుగుదొడ్లు గ్రామపంచాయతీ పవనాలు అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పూర్తయిన నిర్మాణాల ఎంబి రికార్డ్ చేయాలని అన్నారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వాటిని వెంటనే ప్రారంభించి వారం రోజుల్లోగా నిర్మాణ ప్రగతిని చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పంచాయతీరాజ్ ఈఈ లు శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవి, డిఇలు, అన్ని మండలాల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలి

రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రతి రోజూ కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లిలోని సిరిసిల్ల మైనార్టీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిలోనీ బియ్యం, కూరగాయలు, పండ్లు, కోడి గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆర్ఓ ప్లాంట్ పరిశీలించి, స్వయంగా కలెక్టర్ ఆ నీటిని తాగి నాణ్యతను తనిఖీ చేశారు. నాణ్యత ప్రమాణాలు మేరకే ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయలు, కోడి గుడ్లు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ కామన్ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. పబ్లిక్ పరీక్షల దృష్ట్యా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిత్యం చదివించాలని ఆదేశించారు. ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రూసా ఫాతిమా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడి ఉన్నాం



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: కులగణన వివరాల నమోదుకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చింది. కుల సర్వే లో పాల్గొనని వారు సమాచారం ఇవ్వని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మా నాయకుడు రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరెంతో వారికంత న్యాయం జరగాలని ప్రజప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు కట్టుబడి ఉందని 42 శాతం రిజర్వేషన్లకు రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాల్లో చట్ట బద్దత చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. కులగణనలో పాల్గొనని వారు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చు.దీని కోసం టోల్ ఫ్రీ నం. 040-211 11111ను ఏర్పాటు చేయడం జరిగింది. తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి ఎన్యుమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేయనున్నారు. ఎంపీడీవో కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఆన్లైన్ లో నమోదు చేసుకునే వారు %ట్ట్రజూం:// ంవవవజూంబతీజవఎ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ .ఱఅ% ద్వారా తమ సమాచారాన్ని ఇవ్వవచ్చు.కులగణన సర్వేలో 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదు. వారు తప్పనిసరిగా ఈ సర్వే లో పాల్గొని తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలి. అందుతున్న పథకాలు అర్హులుగా ఉండాలి. ఎక్కడెక్కడ కుల సర్వే లో పాల్గొనలేదో అక్కడ కుల సంఘాల నేతలు, మేధావులు ప్రొఫెసర్లు వారికి అవగాహన కల్పించి వారిని భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నమని ఆయన పత్రిక ప్రకటనలో తెలిపారు.

## కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి.




బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్కు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి కేసీఆర్ పాటుపడాలని రేవంత్ ఆకాంక్షించిన ముఖ్యమంత్రి ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు చేసింది.. పలువురు రాష్ట్ర కాంగ్రెస్ మంత్రులు కూడా కేసీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ ఆరోగ్యంగా చిరకాలం జీవించాలంటూ ట్వీట్ చేశారు.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: తెలంగాణా సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దగట్టు జాతర ప్రతీక అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్రంలో సమ్మక్క-సారక్క తరువాత దూరాజపలి పెద్దగట్టు జాతర అంతటి ప్రాశస్త్యం కలిగిందన్నారు చరిత్రాత్మక సంప్రదాయాల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సూర్యపేట జిల్లా చివ్వేంల మండలం పెద్దగట్టు మీద జరుగుతున్న లింగమంతుల జాతరను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయకమిటీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఆలయప్రాంగణంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భక్తులతో కలిసి భేరి మ్రోగించారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంట రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి తదితరులతో కలసి మాట్లాడుతూ16 వ శతాబ్దంలో మొదలైన ఈ జాతర పురాతన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబింప చేస్తుందన్నారు. అటువంటి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా జరిగేలా రెండేళ్ళకు ఒక మారు జరుగుతున్న ఈ జాతరకు భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతరను పురస్కరించుకుని 5 కోట్లు కేటాయించిన విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రం నలుమూలల నుండి మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుండి 30 లక్షల పై చిలుకు భక్తులు ఈ పూజలలో పాల్గొంటారని అంచనా వేస్తున్నామన్నారు. అందుకు తగినట్లుగానే మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు.ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, వైద్య సహాయం, భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. భక్తుల రాకపోకలతో పాటు వారి అవసరాల కోసం ప్రత్యేక పర్యవేక్షణ పెట్టడంతో పాటు తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు, వైద్య శిబిరాలు, క్యూ నిర్వహణ వ్యవస్థలను సమర్థంగా అమలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. "లక్షలాది భక్తులు జాతరకు వచ్చారు, వారికికట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు. వాహనాల రద్దీతో ట్రాఫిక్ అంతరాయం కలుగ కుండా ఉండేందుకు గానుహైదరాబాదు-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేశారన్నారు. అదనపు పోలీస్ సిబ్బందితో పాటు పర్యవేక్షణనిమిత్తం సి సి కెమెరాలు ఏర్పాటుచేశారన్నారు భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని కఠిన ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేశారు. విజయవాడ వెళ్ళే వాహనాలను నర్కట్‌పల్లి, మిర్యాలగూడ, కోదాడ మార్గం ద్వారా మళ్లించారు, అలాగే విజయవాడ నుండి హైదరాబాదుకు వచ్చే వాహనాలను కోదాడ, మిర్యాలగూడ, నల్గొండ మార్గం ద్వారా మళ్లించారన్నారు. భారీ వాహనాలను జాతర ప్రాంగణానికి సమీపంలో నిలిపివేయకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆరోగ్యపరంగా అత్యవసర చికిత్సల నిమిత్తం ప్రత్యేక వైద్య బృందాలతో పాటు అత్యవసర వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారన్నారు. తాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు మరియు శుభ్రత కోసం ప్రత్యేకించి పారిశుధ్య కార్మికులను నియమించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## అటవీ భూమి సంరక్షణకు చర్యలు

### జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి,ఫిబ్రవరి 17: సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధ్యక్షతన జరిగంది. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్ లో జిల్లాలోని గజ్వేల్ మైలారం గ్రామం లో గల 28 హెక్టార్ల అటవీ భూమిలో నుండి వెళ్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఫారెస్ట్ రైడ్ యాక్ట్ లో ఎలాంటి కేసులు నమోదు కాలేదని తెలిపారు. అలాగే జిల్లాలో గల అటవీ భూమి ఉన్న ప్రాంతాన్ని మొత్తం సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అటవీ భూమిలో కొత్త ప్లాంటేషన్ మరియు పాత మొక్కలను సంరక్షించడం అందరి బాధ్యత అని తెలిపారు. అటవీ అభివృద్ధి లో స్వచంద సంస్థల బాధ్యత చాలా ఉందన్నారు. పర్యావరణం కలుషితం నుండి అడవులు మనల్ని రక్షిస్తాయి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్. జోజి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అఖిలేష్ రెడ్డి, ఎడి సర్వేల్యాండ్ వినయ్ కుమార్, వివిధ స్వచ్ఛంద సంస్థలు (ఎన్ జి ఓస్), యూత్ ఎడ్యుకేషన్ సేవ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నర్సింలు, ప్రక్రుతి పర్యావరణ సంస్థ ప్రతినిధి ఈశ్వర్, ఆనంద చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి వెంకటేశం, శ్రేయాస్ సొసైటీ ప్రతినిధి అంజమ్మ తదిదరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతంగా పెద్దగట్టుకు



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి, 17: దురాజ్ పల్లి శ్రీ లింగమంతుల స్వామి జాతరలో రెండవ రోజు చౌడమ్మకి భోనాలు సమర్పణలో భాగంగా పెద్దగట్టు దేవాలయంను ఉదయం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్, యాదవ పూజర్లు మర్యాదలతో స్వాగతం పలికారు. తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు నిబద్ధతతో మొక్కులు చెల్లించే భక్తులకి, వచ్చే ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు.భక్తుల రద్దీ పెరుగుతున్నందున దేవాలయం వద్ద క్యూ లైన్, మెట్ల ద్వారా వచ్చే భక్తులకి ఎలాంటి ఇబ్బందులు పడకుండా పోలీస్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

తిరువనంతపురం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: కేరళలో కొండ ప్రాంతాల్లో ప్రయాణాన్ని ఆహ్లాదకరంగా, సౌలభ్యంగా తీర్చిదిద్దుతూ చేపట్టిన ప్రతిష్టాత్మక హిల్ హైవే ప్రాజెక్టు జీవం పోసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం రూ.2895 కోట్ల సొంత నిధులతో చేపట్టిన ఈ రాజమార్గ ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో నిర్మించిన 34.76 కిలోమీటర్ల మార్గాన్ని శనివారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. 1166 కిలోమీటర్ల మేర నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టుకు కేరళ రూ.2,895 కోట్ల తన స్వీయ నిధులు ఖర్చు చేస్తోంది. ఈ ఏడాదిలోపే ప్రాజెక్టులోని ఇతర మార్గాల నిర్మాణం పూర్తి చేస్తామని విజయన్ పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు, పర్యాటకం, వ్యవసాయ ఎమ్మెల్యే లింటో జోసెఫ్‌బీ మాజీ ఎమ్మెల్యే జార్జ్ ఎం థామస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మార్గాన్ని ఉరలుంగల్ లేబర్ కాంట్రాక్టర్స్ కార్పొరేషన్ సొసైటీ నిర్మించడం విశేషం. కొండ ప్రాంతాల్లో నివసించేవారికి అత్యంత సౌలభ్యమైన రహదారి అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కోజికోడ్‌లోని కొండన్‌చెరి నుంచి కక్కదంపొయిలి వరకు నెల్లిపొయిలి, పుల్లూరంపర, పొన్ననకాయం, పొన్నక్కల్, కూడరన్హి, కూంబర మీదుగా 34.76 కిలోమీటర్ల మేర నిర్మించిన ఈ తొలి దశ మార్గంలో రెండు వంతెనలు, 84 కల్వర్టులు, 42 కిలోమీటర్ల డ్రైన్లు, బస్సు స్టాప్‌లు, ఇంటర్ లాక్డ్ ఫుట్‌పాత్‌లతో పాటు ప్రధాన పట్టణాల్లో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేశారు.



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో o2గా ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావుకు ఊరట లభించింది. పలు దఫాలుగా విచారణ చేపట్టిన నాంపల్లి సెషన్స్ కోర్టు ప్రణీత్‌రావుకు బెయిల్ మంజూరు చేసింది. ప్రణీత్‌రావు చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై లాయర్ ఉమామహేశ్వరరావు ఫిబ్రవరి 11న ప్రతీణ్ రావు తరఫున వాదనలు వినిపించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి విచారణకు హాజరుకాకపోవడంతో పీపీ వాదనల కోసం విచారణ నేటికి వాయిదా వేశారు. ఈ కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఇతర నిందితులకు కోర్టులు బెయిల్ ఇచ్చాయని, ప్రస్తుతం ప్రణీత్ రావు ఒక్కరై జైలులో ఉన్నాయని లాయర్ ఉమామహేశ్వర రావు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ అడిషినల్ ఎస్పీ భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్ రావులకు తెలంగాణ హైకోర్టు జనవరి 31న మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మరో నిందితుడిగా ఉన్న అడిషనల్ ఎస్పీ తిరుపతన్నకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిందని వాదనలు కొత్తవి అమర్చారు ప్రణీత్ రావు. పోలీస్ విచారణలో ప్రణీత్ రావు ఈ విషయాన్ని అంగీకరించారని అధికారులు తెలిపారు. మూసీ నదిలో నాలుగో బ్రిడ్జి కింద హార్డ్ డిస్క్ సంబంధించి శకలాలు గుర్తించారు. తమ వివరాలు తెలిసిపోతాయని హార్డ్ డిస్కులు ధ్వంసం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సీరియస్ గా తీసుకుని ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మాజీ ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును మొదట అరెస్ట్ చేసింది. విచారణలో తెలిసిన సమాచారం ఆధారంగా అనంతరం అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను సైతం పోలీసులు అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లతో పాటు సినీ సెలబ్రిటీలు, ఇతర ప్రముఖుల ఫోన్లు సైతం ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఫోన్లు ట్యాప్ చేసి వారికి సంబంధించిన రాజకీయ, వ్యక్తిగత విషయాలు తెలుసుకున్నారని విచారణలో ఒక్కో విషయం వెల్లడవుతోంది. అయితే ఈ కేసులో ఒక్కొక్కరిగా టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, ఎస్పీ భుజంగరావు, తిరుపతన్నలకు కోర్టులు బెయిల్ మంజూరు చేశాయి. తాజాగా ప్రణీత్ రావుకు నాంపల్లి సెషన్స్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

# భయపెడుతన్న కొరియర్ స్కామ్

నల్గొండ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: ఇటీవల కాలంలో సైబర్ మోసాలు పెరిగిపోయాయి. మీ కొరియర్ లో అక్రమ వస్తువులు ఉన్నాయం టూ ఫోన్ చేసి డబ్బు కాజేసేందుకు ప్రయత్నిసున్నారు. ఈ ఘటనల నేపథ్యంలో ప్రముఖ కొరియర్ సంస్థ ఫెడెక్స్... ప్రజలను అప్రమత్తం చేస్తూ కీలక ప్రకటన చేసింది. ఫెడెక్స్ ఉద్యోగుల పేరిట కొందరు మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచించింది. ఈ తరహా మోసాలతో బాధితులు ఆర్థికంగా, మానసిక నష్టపోతున్నారని పేర్కొంది.ఆర్థిక మోసగాళ్లు ఫెడెక్స్ లేదా ఇతర కొరియర్ సంస్థల ప్రతినిధులుగా చెబుతూ... మీ పార్సెల్‌లో అక్రమ వస్తువులు ఉన్నాయని తప్పుడు ఆరోపణలు చేస్తారు.బాధితులను నకిలీపోలీస్ అధికారులతోబెదిరించి, న్యాయప రమైన చర్యలు లేదా డిజిటల్ అరెస్ట్ పేరుతో ముప్పుతిప్పలు పెడుతు న్నారు. ఈ సమస్యను పరిష్కరించుకోవాలంటే తక్షణమే డబ్బు చెల్లించాలని సైబర్ నేరగాళు ఒత్తిడి తెస్తారు.వెంటనేడబ్బు పంపాలని, లేకపోతే అరెస్టు చేస్తామని హడావుడి చేస్తారు. ముందు కొంత మొత్తం చెల్లించాలని ఓ లింక్ పంపుతారు. డబ్బులు పంపిస్తే ...ఇక మోసగాళ్లు అదృశ్యమవుతారు. బాధితులు పూర్తిగా నష్టపోతారు. ఫెడెక్స్ సూచనలు: ఫెడెక్స్ ఎప్పుడూ అనవసరమైన ఈ-మెయిల్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా మీ వ్యక్తిగత సమాచారం లేదా అకౌంట్ వివరాలు కోరదు. ఫెడెక్స్ పోలీసు అధికారులతో ఎలాంటి సంబంధం కలిగి ఉండదు. వారి తరఫున చర్యలు తీసుకోదు. తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌తో జాగ్రత్తగా ఉండాలి. ఫెడెక్స్ లేదా ఇతర కొరియర్ సంస్థల పేరుతో బెదిరింపులు వచ్చినా నమ్మవద్దు. ఎవరైనా ఫెడెక్స్ లేదా కొరియర్ సంస్థల పేరిట బెదిరిస్తూ డబ్బు అడిగితే, వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ విభాగానికి తెలియజేయండి. ఎవరైనా మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయండి లేదా ఇఎవతీఇతీతిఎవ.ఐనీల.తిని వెబ్‌సైట్‌లో రిపోర్ట్ చేయండి. ముఖ్యమైన చిట్కాలు: ఫెడెక్స్ లేదా ఇతర కొరియర్ సంస్థల పేరుతో అనవసరమైన సందేశాలు, కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఏమైనా అనుమానాస్పద సమాచారం ఉంటే, అధికారిక కస్టమర్ కేర్ ద్వారా నిర్ధారించుకోవాలి. పూర్తి సమాచారం తెలుసుకునే వరకు, డబ్బులు పంపకండి లేదా వ్యక్తిగత సమాచారం తెలియజేయవద్దు. మోసాలకు గురైతే, స్థానిక పోలీసులకు తెలియజేయండి లేదా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించండి.

# హాట్ టాపిక్ గా మారిన సోషల్ ఇంజనీరింగ్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: తెలంగాణలో సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు హాట్ టాపిక్ గా మారాయి. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ కారణాలుగా చెప్పవచ్చు. తమ వర్గాల జనాభా లెక్కల కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ప్రజల కోరిన మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించింది. ఇటీవల సర్వే గణాంకాలను వెల్లడించింది.ప్రభుత్వ కులగణన లెక్కల ప్రకారం... తెలంగాణ లోబీసీలు 56.33%, ఎస్సీలు 17.43%, ఎస్టీలు 10.45%, ఓసీలు 13.31% ఉన్నారు. ఏక సభ్య ఎస్సీ కమిషన్ ప్రకారం... ఎస్సీల్లోని 59 కులాలను మూడు గ్రూపులుగా విభజించి 15% రిజర్వేషన్లు ప్రకటించారు. ఈ సర్వే లెక్కలు తప్పంటూ విపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు కొట్టిపారేస్తున్నాయి.ఎస్సీ, ఎస్టీలకు 27% రిజర్వేషన్లు పోగా...మిగిలిన 23% బీసీలకు కల్పిస్తారని ప్రచారం జరిగింది. అయితే ఈ ఊహాగాలనాలకు తెర దించుతూ బీసీలకు రాజకీయంగా, విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ల కల్పించేందుకు మార్చి మొదటి వారంలో చట్టం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంచలన ప్రకటన చేశారు. దీంతో ఈ విషయంలో బీఆర్ఎస్, బీజేపీలకు కాంగ్రెస్ చెక్ పెట్టగలిగిందని విశ్లేషకులు అంటున్నారు. అంతేకాకుండా రాష్ట్రం ఆమోదించిన చట్టాన్ని కేంద్రానికి పంపి 9వ షెడ్యూల్‌లో పొందుపరిచి తమిళనాడు తరహా రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ భావిస్తుంది.అయితే కాంగ్రెస్ కులగణన సర్వేను ప్రతిపక్షాలు టార్గెట్ చేశారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలే కరెక్ట్ అంటూ బీఆర్ఎస్ వాదిస్తోంది. కులగణన సర్వేలో బీసీలను తక్కువగా చూపారంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. బీసీల సంఖ్య గతం కంటే పెరిగిందని కాంగ్రెస్ వాదన. రిజర్వేషన్లపై చట్టం చేయనున్న కాంగ్రెస్ ప్రభుత్వం....ఈ అంశాన్ని జాతీయ అంశంగా మారుస్తున్నట్టు కనిపిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన చట్టంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందా? తమిళనాడు తరహా రిజర్వేషన్లకై కృషి చేస్తుందా? బీసీ రిజర్వేషన్లపై ఆ పార్టీ వైఖరి ఏంటి? అనేది ఉత్కంఠ రేపుతుంది.చేపట్టిన కులగణన సర్వే కేంద్రంలోని ఎన్డీఏను కలవరపెడుతుందని కాంగ్రెస్ వాదిస్తుంది. కులగణన లెక్కల ప్రకారం ఆయా వర్గాలకు రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో వారికి సముచిత స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ అగ్రనేతలు హామీ ఇస్తున్నారు. కులగణనతో దేశం దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్. తెలంగాణ బాటలో దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా కులగణన చేపట్టి మెజారిటీ వర్గాలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తారన్న చర్చ తెరపైకి వచ్చింది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను అస్త్రంగా మార్చుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. ఆ పార్టీ దేశవ్యాప్తంగా ఈ అంశాన్ని లేవనెత్తేందుకు ప్రయత్నం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# బీజేపీ టార్గెట్ బీఆర్ఎస్..



వరంగల్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: తెలంగాణలో పట్టు సాధించేందుకు బీజేపీ కొత్త ఎత్తులు వేస్తోందా? బీఆర్ఎస్ టార్గెట్ గా ఇప్పటి నుంచి అడుగులు వేస్తోందా? సమయం, సందర్భం వచ్చిన బీఆర్ఎస్ పార్టీపై మాటల దాడిని పెంచిందా? తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ఎందుకన్నారు? రేవంత్ సర్కార్ ఏడాదిగా ఇదే విషయాన్ని చెబుతోందా? ఇప్పుడు లెక్కలతో సైతం బయటపెట్టడంతో ఆ పార్టీ నేతలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్లు కనిపిస్తోంది.రాష్ట్రాన్ని పదేళ్లు బీఆర్ఎస్ సర్కార్ అప్పుల కుప్పగా మార్చిందని రేవంత్ సర్కార్ పదేపదే చెబుతోంది. అవన్నీ రాజకీయ విమర్శలుగా కారు నేతలు చెప్పడం మొదలుపెట్టారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులుగా ఉండేది తెలంగాణ. గడిచిన పదేళ్లలో ఖజానాను ఖాళీ చేసింది కేసీఆర్ సర్కార్. ఈ విషయాన్ని అధికార పార్టీ నేతలు పదే పదే చెబుతున్నారు.వారు చేసిన అప్పులకు ప్రతీ నెలా వడ్డీ వేల కోట్ల రూపాయలు వడ్డీ రూపంలో చెల్లిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక ప్రాజెక్టులు కట్టామని, దానివల్లే తెలంగాణలో రైస్ అధికంగా పడుతోందంటూ కారు పార్టీ నేతలు మీడియా ముందు ఒకటే రీసౌండ్. బీఆర్ఎస్ అధికారం పోయిన తర్వాత ప్రాజెక్టు కుంగడం, వేల కోట్ల రూపాయలతో నిర్మించిన సచివాలయం పెచ్చులు ఊడడం మొదలైంది. దీంతో ఏం జరిగిందని తెలుసుకునేందుకు తెలంగాణ ప్రజలు ప్రయత్నం చేస్తున్నారు.బడ్జెట్ సందర్భంగా రాజ్యసభలో చర్చ జరిగింది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ గురించి కీలక విషయాలు వెల్లడించారు. విభజన తర్వాత మిగులు బడ్జెట్ రాష్ట్రంగా వున్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని చెప్పుకొచ్చారు. విభజన చట్టం కింద ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయడం లేదంటూ కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి రియాక్ట్ అయ్యారు.గడచిన పదేళ్లలో తెలంగాణకు కేంద్రం ఏమేమి చేసిందనేది వివరించారు.మెదక్‌లో తొలిసారి రైల్వేస్టేషన్, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ, నిజామాబాద్‌లో పసుపు బోర్డును కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు. జహీరాబాద్‌లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయం, వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్కు, బీబీనగర్‌లో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించారు. భారత్ మాల ప్రాజెక్టు క్రింద నాలుగు గ్రీన్ కారిడార్లను తెలంగాణలో ఏర్పాటు చేశామని వివరించారు మంత్రి నిర్మల. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను రికార్డు స్థాయిలో మంజూరు చేశామన్నారు. ఐదు వందే భారత్ రైళ్లను తెలంగాణలో ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు.రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు మొత్తం రూ. 2700 కోట్లు మంజూరు చేశామన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఎక్కడంటూ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నించారు. మంత్రి నిర్మల మాటలన్నీ బీఆర్ఎస్ కే తగిలాయని అంటున్నారు అధికార పార్టీ నేతలు. మిగులు తెలంగాణను బీఆర్ఎస్ సర్కార్ అప్పుల కుప్పగా మార్చిందని గుర్తు చేస్తున్నారు. మొత్తానికి బీజేపీ సందర్భాన్ని బట్టి బీఆర్ఎస్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తుందని చెప్పువచ్చు.

# టెక్నాలజీ సాయంతో గంజాయి పట్టివేత



నెల్లూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: నెల్లూరు గంజాయి రవాణాకు స్టాక్ పాయింట్‌గా మారిందన్న ఆరోపణలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఒరిస్సాతోపాటు ఏపీలోని విశాఖ ప్రాంతాల నుంచి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు నిత్యం గంజాయి అక్రమ రవాణా జరుగుతూనే ఉంది. తరచూ హైవేపై పోలీసుల తనిఖీల్లో విలువల కొద్దీ పట్టుబడుతున్న గంజాయి నిల్వలే అందుకు నిదర్శనం. గంజాయి రవాణా స్టార్టింగ్ పాయింట్ నుంచి డెలివరీ పాయింట్ వరకు నేరుగా ఒకేసారి సరఫరా చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే నిత్యం వాటిపై నిఘా ఉండడం. విశాఖ నుంచి నేరుగా ఒక్కసారిగా తమిళనాడు లేదా కర్ణాటక లకు తరలించడం సాధ్యం కాకపోవడంతో నెల్లూరును స్టాక్ పాయింట్‌గా ఏర్పాటు చేసుకుని ఇక్కడి నుంచి అనువైన రోజున ఇతర రాష్ట్రాలకు తరలిస్తోంది గంజాయి మాఫియా.ఈ క్రమంలోనే పక్కా సమాచారం పోలీసులకు అందింది. ఇటీవల నెల్లూరు నగరంలో గంజాయి వాడకం ఎక్కువ కావడంతో నిత్యం ఏదో ఒకచోట అల్లర్లు, ఘర్షణలు, హత్యలకు కూడా దారి తీసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇందులో భయానకరమైన విషయం ఏంటంటే ఇటీవల కాలంలో విద్యార్థులు కూడా గంజాయి బానిసలుగా మారుతున్నారు. నెల్లూరు పోలీసులు నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్‌లో గంజాయి సేకరిస్తున్నది అధిక సంఖ్యలో విద్యార్థులుగా గుర్తించి పోలీసులే షాక్ అయ్యారు.నిత్యం నిఘా ఉంచిన గంజాయి విక్రయాలు ఎక్కడ జరుగుతున్నాయి. ఎక్కడినుంచి కొనుగోలు చేస్తున్నారు. గంజాయి సేవించడం అనేది ఎక్కడ జరుగుతుంది అన్న విషయంలో పోలీసులు చాలా రోజులుగా సమాచారం రాబట్ట లేకపోయారు. తాజాగా నెల్లూరు నగరంలోని మూతపడ్డ ట్రస్ట్ హాస్పిటల్ ఆవరణలో స్మైలింగ్ సహా గంజాయి సేవించే వారు అధికంగా వస్తూ పోతున్నట్లు గుర్తించారు. నేరుగా అక్కడకు పోలీసులు వెళ్లాలంటే దాడులకు తెగబడే అవకాశం ఉంది. అలాగని ఫార్మర్లను పంపిన కూడా ప్రమాదం. కాబట్టి అక్కడ గంజాయి జాడ నిర్ధారించుకునేందుకు నెల్లూరు పోలీసులు టెక్నాలజీని ఉపయోగించారు.డ్రోన్ల సాయంతో ఆ పరిసరాలన్నీ వీడియో రికార్డ్ చేసి అక్కడ అనుమానిత వ్యక్తులు వస్తూపోతుండడం అలాగే గంజాయి సేవిస్తున్న విషయాన్ని నిర్ధారించుకున్నాక పోలీసులు ఒక్కసారిగా రైడ్ నిర్వహించారు. గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఇందులో ఒకడు.. సజ్జా సాయి. ఆటోడ్రైవర్‌గా ఉన్న సాయి నెల్లూరులో గంజాయి పెడలర్ గా వ్యవహరిస్తున్నాడు. అజీజ్ అనే మరో వ్యక్తి ఒరిస్సా నుంచి భారీగా గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు పోలీసులు విచారణలో తేల్చారు. ఇక తోసిఫ్ అనే వ్యక్తి ఈ ఇద్దరి నుంచి తీసుకుని గంజాయి అమ్ముకుంటున్న వ్యక్తిగా గుర్తించారు.పోలీసులు జరిపిన దాడుల్లో ముగ్గురి నుంచి భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు నిత్యం గంజాయి సేవిస్తున్న వారిలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్టు గుర్తించారు. వారందరికీ తల్లిదండ్రుల సమావేశంలో కౌన్సిలింగ్ ఇవ్వాలని పోలీసులు నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన వారిపై ఎవరెవరు అక్కడికి వచ్చి గంజాయి కొనుగోలు చేస్తున్నారో వారందరిపై కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు నెల్లూరు పోలీసులు

# మహాశివరాత్రి ఉత్సవాల గోడ ప్రతులను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

**ప్రభుత్వ విప్ కు మహాశివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత**



పెగడపల్లి (ధర్మపురి), యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభు శ్రీరాజ రాజేశ్వర స్వామి దేవస్థానములో ఫిబ్రవరి,24.నుండి 27.వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, జాతర గోడప్రతులు, కర పత్రాలను, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెగడపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు రావాల్సిందిగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ను ఆహ్వానించారు. ఆలయ కమిటీ సభ్యులు మహాశివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమములో స్వయంభు స్వయంభు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఒరుగల శ్రీనివాస్, గొల్లపల్లి రామచంద్రం, ఉపాధ్యక్షులు గర్వరవందల శేఖర్ గౌడ్, కోశాధికారి భోగ గోపి, ప్రచార కార్యదర్శి మాసూరి పార్థసారథి, మాజీ కోశాధికారి గంప వెంకటరమణ, నంచర్ల పిఏసిఎస్ చైర్మన్ మంత్ర వేణుగోపాల్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీరాజ రాజేశ్వర ఆటో యూనియన్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న మాతా శిశు మరియు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

మంచిర్యాల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా అందు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని సందర్శించి జరుగుతున్న పనుగురించి నిర్మాణ పనులు చేపట్టిన వారిని పనుల గురించి చర్చించి వారికి ఎటువంటి నాణ్యత తగ్గకూడదని తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి/కొత్తగూడెం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: మండల పరిధిలోని వలస గొత్తి కోయల గ్రామాల గిరిజనులకు ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయాలనీ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ మణుగూరు తహశీల్దార్ వి రాఘవ రెడ్డి కి సోమవారం నాడు ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ మణుగూరు మండల పరిధిలోని వలస ఆదివాసి గ్రామాలైన పెద్దిపల్లి, రేగుల గండి, సర్వాయి గుంపు, బుడుగుల, మల్లెతోగు, విప్పల గుంపు తదితర గ్రామాలలో అనేకమంది చర్యలు చేపట్టాలని. బుగ్గ ఖమ్మం తోగు, పెద్దిపల్లి, రాయన్నపేట రేగుల గండి సర్వాయి గుంపు, విప్పల గుంపు గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని మనవి చేశారు. తెలంగాణకు మణిహారంగా నిలుస్తున్న బీటీపీఎస్ పక్కనే ఉన్న మండల పరిధిలోని ఆదివాసి గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం లేక చీకట్లో మగ్గుతున్నారని ప్రభుత్వం స్పందించి ఆదివాసి గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు దుర్గం ప్రణయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఖురాన్ ను ప్రేమించండి..!

## – మహ్మద్ అబ్దుల్ ఖవీ



ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: పవిత్ర గ్రంథం ఖురాన్ ను ప్రతి ముస్లిం కుటుంబం ప్రేమించాలని ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు మహ్మద్ అబ్దుల్ ఖవీ అన్నారు. ఖురాన్ ను చదవడం, నేర్చుకోవడం ద్వారా ప్రతి వ్యక్తి ఇహ పరలోక సాఫల్యం పొందుతాడని, ఎదుటి వారికి ఆదర్శంగా నిలబడతాడని ఆయన పేర్కొన్నారు. నగరంలోని గొల్లగూడెంలో గల తాలీముల్ ఇస్లాం మదర్సా వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ఆధ్యాత్మిక సభలో అబ్దుల్ ఖవీ ప్రధానోపన్యాసం చేశారు. ఇంత కాలం చెడు వ్యసనాలకు అలవాటు పడి సంప్రదాయాలను నిర్లక్ష్యం చేసిన, ప్రతి వ్యక్తి తన జీవిత చరమాంకాన్ని గుర్తెరిగి ఇకపై ఇస్లాం సూచించిన పద్ధతుల ప్రకారం జీవించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రేపటి తరం పిల్లలకు ఇస్లాం విద్యతో పాటు ఇంగ్లీషు మీడియం పాంత్యాంశాలను బోధించే.. ఇటువంటి మదర్సాలను ప్రోత్సాహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. దురదృష్టవశాత్తు పాలకుల కన్ను వక్ఫ్ ఆస్తులపై పడిందని, వాటిని కాజేయడానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. అందుకే మొన్నటికి మొన్న పార్లమెంట్లో వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదింపజేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు ఏ ఉద్దేశంతో తమ ఆస్తులను వక్ఫ్ చేశారో.. ఇకపై ఆ లక్ష్యం నెరవేరే స్థితి కనిపించడం లేదని వాపోయారు. తాలీముల్ ఇస్లాం మదర్సాను నిలబెట్టేందుకు కృషి సల్పుతున్న ప్రతి ఒక్కరి త్యాగం వృథా కాదని, కచ్చితంగా తగిన ప్రతిఫలం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మదర్సా విద్యార్థులు.. వరకట్న దురాచారంపైన, ఇస్లామిక్ విద్యాసంస్థల ప్రాముఖ్యత పై రూపొందించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మదర్సాలో ఖురాన్ కంఠస్థం చేసిన 12 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సభలో తెలుగు ఆధ్యాత్మిక ప్రసంగ కర్త ముఫ్తీ సులేమాన్ అజ్మల్, మౌలానా సయిద్ అహ్మద్ ఖాస్మీ, మౌలానా ముఫ్తీ మహ్మద్ జలాలుద్దీన్, నగరానికి చెందిన పలువురు ఉలేమాలు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి

**విద్యను వ్యాపారం చేయలేదు సేవ చేస్తున్న**

**కార్యకర్తలు కాదని.. కార్పొరేట్ వ్యక్తులకు పార్టీల టికెట్**

**స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**




కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: విద్యను వ్యాపారం చేయలేదని . సర్వీస్ చేస్తున్నానని, మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. సోమవారం వాల్మీకి స్కూల్లో జరిగిన విలేఖల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజినెస్ చేసేవారు తన లాభం కోసం చూస్తారు నిస్వార్థంగా సేవ చేయలేరన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కాదని వేల కోట్ల సంపాదించిన కార్పొరేట్ వ్యక్తులకు పార్టీ టికెట్లు ఇచ్చి, పార్టీలు కార్యకర్తలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. నేడు 40 మంది ఉన్న శాసనమండలిలో ఎలాంటి చర్చ జరుగుత లేదన్నారు. తనను గెలిపిస్తే ఆరు సంవత్సరాల లో ప్రతి నెల జీతం ఒక్కొక్క మండలానికి ఇచ్చి కోచింగ్ సెంటర్లు, రీసెర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు వేలకోట్ల రూపాయలతో ఎన్నికలకు వస్తున్నారనీ పట్టభద్రులు ఆలోచించాలన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రియంబర్స్మెంట్ తీసుకొచ్చి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు మాటలు వేశారని, ఇప్పుడు రియంబర్స్మెంట్ రాక చాలామంది విద్యార్థులు చదువును కొనసాగించ లేకపోతున్నారన్నారు. తస్మా తరుపున ప్రతి ఒక్క పాఠశాల 500 ఓటర్లను బాధ్యతగా తీసుకొని డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసి తన గెలుపు కోసం ప్రణాళిక రచించామన్నారు. జర్నలిస్టులకు ఇండస్థలాలు, ఉపాధ్యాయులకు సమస్యలను శాసనమండలిలో వినిపిస్తానన్నారు.

సేవా కార్యక్రమాలతో దళిత జనోద్ధారకుడిగా, సంఘ సంస్కర్తగా, వైతాళికుడిగా నిలిచారు.. భాగ్యరెడ్డి వర్మ. మాదరి భాగయ్యగా జన్మించి.. సమాజ సేవా కార్యక్రమాలతో భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధి చెందిన ఆయన వర్ధంతి ఈ రోజు.. నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో అనగారిన వర్గాల గొంతుక భాగ్యరెడ్డి వర్మ.. 1888 సం. మే 22 నాడు మాదిరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు జన్మించారాయన.. తొలిపేరు భాగయ్య.. అయితే వారి కుల గురువు భాగ్యరెడ్డి అనే పేరు పెట్టారు.. (రెడ్డి అంటే పాలకుడు అనే అర్థం కూడా ఉంది) చిన్నప్పటి నుండి సామాజిక స్పృహను అలవరచుకున్న భాగ్యరెడ్డిపై ఆర్యసమాజం, బ్రహ్మసమాజం, బౌద్ధం ప్రభావం కూడా ఉంది. అంటరానితనం, దేవదాసీ వ్యవస్థ, మద్యపానం తదితర రుగ్మతలపై పోరాటాలు చేయడమే కాదు, స్వయంగా దళితులకు విద్య, ఉపాధి, సామాజిక హెూదాల కోసం తన వంతు కృషి చేశారు. ఆయన సామాజిక సేవా కార్యక్రమాను చూసి ఆర్యసమాజం వర్మ అనే బిరుదును ఇచ్చింది.. అలా బాగ్యరెడ్డి వర్మ పేరు వచ్చింది. అంబేద్కర్ కన్నా ముందే దేశ వ్యాప్తంగా దళితులకు అనాదిగా జరుగుతున్న అన్యాయాలపై గొంతెత్తిన మహానాయకుడు భాగ్యరెడ్డి వర్మ.. తదనంతర కాలంలో బాబా సాహెబ్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నారు ' మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం.. ఆది హిందువులం..' అని సగర్వంగా చాటారు.. అనగారిన కులాలను ఆది హిందువులు అని పిలవాలని పిలుపునిచ్చారు. భాగ్యరెడ్డి వర్మ సూచన మేరకు హైదరాబాద్, మద్రాసు ప్రభుత్వాలు వారిని ఆది హిందువులుగా గుర్తించాయి. ప్రారంభంలో జగన్ మిత్ర మండలి, ఆ తర్వాత కాలంలోఆది



హిందూ మహా సభ పేరిట తన సేవా కార్యక్రమాలు నిర్వహించారు.. 1910లో చాదర్ఘాట్ దగ్గర ఆది హిందూ పాఠశాల ప్రారంభించారు. మహాత్మా గాంధీ ఈ పాఠశాలను సందర్శించారు. కాలక్రమంలో ఆది హిందూ పాఠశాలలు 26కు విస్తరించాయి. భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ (తెలంగాణ) సంస్థానానికే పరిమితం కాలేదు.. 1917లో విజయవాడలో అంటరాని కులాల సదస్సును నిర్వహించారు. ఆంధ్ర జిల్లాల్లో కూడా పర్యటించి అనగారిన వర్గాల్లో చైతన్యం తీసుకు వచ్చారు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.. భాగ్యరెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో కన్నుమూశారు. 51 ఏళ్లకే ఆయన అకాల మరణంతో ఆది హిందూ ఉద్యమం, అనగారిన వర్గాల అభివృద్ధి, అభ్యున్నతికి విఘాతం కలిగించింది. భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను గుర్తు చేసుకుందాం..

# పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## – మొదటి ప్రాధాన్యత ఓటు ను వూట్కూరి నరేందర్ రెడ్డి వేయాలి

## – ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అలాగే మొదటి ప్రాధాన్యత ఓటు ను కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కోరారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలోని స్వరూప గార్డెన్స్ లో పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన పట్టభద్రులతో కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని ఎమ్మెల్యే విజయరమణ రావు ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు హాజరయ్యారు. అలాగే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి బండారి శ్రీకాంత్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఈ నెల 27న జరగనున్న కరీంనగర్ – మెదక్ – ఆదిలాబాద్ – నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానికుడని అతనికి పట్టభద్రులంతా మద్దతు ఇచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఇతరులకు ఓటు వేసి తమ ఓటును వృధా చేసుకోవద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలను అందజేసి రాష్ట్ర ప్రజలందరికీ తోడుగా ఉంటుందని రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను అమలు పరుస్తూ పేదలకు మేలు చేకూరుస్తుందని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నంబర్ 2 లో గల అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అలాగే నరేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పట్టభద్రులు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, సింగల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, తాజా మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తులు.. పై ఎత్తులు

**పొలిటికల్ హీట్ పెంచుతున్న కామెంట్స్**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: తెలంగాణ పాలిటిక్స్ మాత్రం ప్రతీరోజు క్లైమాక్స్ను తలపిస్తున్నాయి. రేపోమాపో ఎన్నికలు ఉన్నాయన్నట్లుగా ఎత్తుకు పైఎత్తులు వేస్తూ పొలిటికల్ హీట్ను పెంచుతున్నాయి పార్టీలు. బీఆర్ఎస్కు ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తామని కాంగ్రెస్ నేతలు సవాల్ చేస్తున్నారు. గులాబీ నేతలు అయితే రేవంత్ సీటుకే ఎసరు వచ్చిందని..బీఆర్ఎస్ఎల్పీ విలీనం అయ్యే పని కాదని కౌంటర్ ఇస్తున్నారు. దీంతో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా కొనసాగుతోన్న రాజకీయం ఆసక్తికరంగా మారింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి జంప్ అయినప్పటి నుంచి..లేటెస్ట్గా కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య సమావేశం వరకు పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్గా కొనసాగుతున్నాయి. కారు పార్టీ నుంచి హస్తం పార్టీలో చేరిన పది ఎమ్మెల్యేల ఫిరాయింపుపై సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ ఉండనే ఉంది. ఇలాంటి సమయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ ఫైట్ రోజుకో టర్న్ తీసుకుంటోంది. అధికార పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ప్రతిపక్ష బీఆర్ఎస్ ఆసక్తికర కామెంట్స్ చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య మీటింగ్ ఏర్పాటు చేసుకున్నప్పటి నుంచి హస్తం పార్టీ వ్యవహారాలను నిశితంగా పరిశీలిస్తోందట కారు పార్టీ. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీలోని కొంత మంది ఎమ్మె ల్యేలు అసంతృప్తితో రగిలిపోతున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలం టున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని గద్దె దించేందుకు ప్లాన్ జరుగుతో oదని..ఇందుకోసం 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కుంపటి పెట్టారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది కాంగ్రెస్ సర్కార్ కూలిపోయేందుకు ఒక ఇండికేషన్ అంటున్నారు. ఎర్రబెల్లి వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీకి, రేవంత్ను దించేం దుకు 25 మంది ఎమ్మెల్యేలు ఒక్కటయ్యారని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నదానికి ఎక్కడో లింక్ ఉందన్న టాక్ వినిపిస్తోంది. అధికార కాంగ్రెస్లో ఏదో జరగబోతోందని చెప్తుండగా..హస్తం పార్టీ మాత్రం రివర్స్ గేర్ వేస్తోంది. బీఆర్ఎస్ నుంచి మరికొంత మంది ఎమ్మెల్యేల ను చేర్చుకునేందుకు వ్యూహాలను స్పీడప్ చేసిందట. ఢిల్లీ స్థాయిలో సీరియస్గా సంప్రదింపులు జరుపుతున్నట్టు టాక్ వినిపిస్తోంది. ఫిరాయింపులపై న్యాయ పరమైన చిక్కులు రాకుండా ఏకంగా బీఆర్ ఎస్ఎల్పీనే కాంగ్రెస్లో విలీనం చేసుకునే ప్లాన్తో ముందుకెళ్తోందట హస్తం పార్టీ. బీఆర్ఎస్కు చెందిన 38 మంది ఎమ్మెల్యేల్లో ఇప్పటికే 10 మంది శాసనసభ్యులు అధికార కాంగ్రెస్లో చేరారు. అయితే ఫిరాయింపులపై బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా..కోర్టు సూచనతోఅసెంబ్లీ స్పీకర్ జంపింగ్ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. దీంతో ఫిరాయింపుల ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయం ఎలా ఉండబోతుందోనన్న ఆందోళన అధికార కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతోంది. ఇప్పటికే చేరిన 10మంది ఎమ్మెల్యేలకు తోడు మరో16 మంది ఎమ్మెల్యేలనుచేర్చుకోవాలని ప్లాన్ చేస్తోందట కాంగ్రెస్. బీఆర్ఎస్ఎల్పీ విలీనం కావాలంటే 2/3 మెజారిటీ అవసరం. అంటే ఇంకో 16 ఎమ్మెల్యేలకు ఎర వేసి.. బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోందట. అట్లైతే న్యాయపరంగా ఎక్కడా చిక్కులు రావని కాంగ్రెస్ ప్లాన్గా తెలుస్తోంది. ఇప్పటికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా వెనకాడిన గులాబీ పార్టీ..స్థానిక సంస్థల ఎన్నికల వరకు మరింత దెబ్బతింటుందని, కనీసం పోటీ చేసేందుకు ఆ పార్టీకి అభ్యర్థులు దొరకరన్నది హస్తం పార్టీ అంచనాగా చెబుతున్నారు. గ్రామస్థాయి లో బీఆర్ఎస్ పార్టీని పూర్తిస్థాయిలో వీక్ చేయాలనే స్కెచ్తో ఉ oదట అధికార కాంగ్రెస్ పార్టీ. ఇంతకీ రేవంత్కు వ్యతిరేకంగా 25 మంది ఎమ్మెల్యేలు గ్రూపు కడుతున్నారన్నది రియలా..వైరలా.? లేక 16 మంది కారు పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేసుకోబోతుందా.? ఇదే ఇప్పుడు చర్చనీయాం శంగా మారింది. రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయం ఎటా ఉండబోతుందో చూడాలి మరి.

## ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

**పెగడపల్లి ఎంపీడీఓకు వినతిపత్రం అందజేసిన ఆపరేటర్లు**



పెగడపల్లి (ధర్మపురి), యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల ఎంపీడీఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఈ పంచాయతీ ఆపరేటర్లకు గత నాలుగు నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని పెగడపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డికి ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు సోమవారం వినతి పత్రం అందజేశారు. గత నాలుగు నెలల నుండి జీతాలు లేక ఆర్థిక పరమైన ఇబ్బందులతో పాటు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికైనా పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఎంపీడీఓను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేందర్, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు కిషోర్ కుమార్, మహేష్ కుమార్, ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

ఇటీవల కాలంలో యు జి సి తీసుకువచ్చిన నిబంధనతో ఆ యూనివర్సిటీ పరిధిలో మాత్రమే యూనివర్సిటీలో విద్యార్థులు మాత్రమే చదువుకోవాలని నిబంధనలు తీసుకురావడంతో, రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీ వాటి పరిధిలో విద్యను అందించడం వల్ల చాలామంది విద్యార్థులు, మహిళలు, ఉద్యోగస్తులు, గృహిణులు, ముఖ్యంగా వికలాంగులు విద్యకు దూరమవుతున్నారని మేధావులు అంటున్నారు. యూనివర్సిటీ పరిధి అంటే ఒక విద్యార్థి చదువుకోవాలంటే కేవలం ఆ యూనివర్సిటీ పరిధిలోనే చదువుకోవాలి, లేదా ఇతర యూనివర్సిటీలో చదువుకోవాలంటే 100 నుండి150 కిలోమీటర్లు ప్రయాణం చేసి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో చాలామంది చదువుకు దూరమై ఇంటి దగ్గరే ఉంటున్నారు. ముఖ్యంగా మహిళలు, గృహిణిలు మాత్రం చదువుకు దూరం అవుతున్నట్టు చెప్పొచ్చు. దూర విద్యకు ఎందుకు యూనివర్సిటీ పరిధి: దూర విద్య అంటేనే ఇంటి దగ్గర కూర్చొని గృహిణిలు, మహిళలు, పేద విద్యార్థులు, ప్రమోషన్ల కొరకు ఉద్యోగస్తులు తమ సమీపంలో ఉన్న యూనివర్సిటీలో చదువుకోవాలని అనుకుంటారు. కానీ యూజీసీ తీసుకొచ్చిన నిబంధనలతో వీరందరికీ ఇబ్బంది ఏర్పడిందని విద్యార్థులు, మహిళలు గృహిణిలు ఉద్యోగస్తులు విద్యకు దూరమవుతున్నట్టు చెప్పొచ్చు, కొన్ని ప్రాంతాలలో దూరవిద్య లేని కారణంగా 100 నుండి 150 కిలోమీటర్లు ప్రయాణం చేసి క్లాసులో కానీ, పరీక్ష సమయంలో వెళ్లి రాయాలంటే ఆర్థిక ఇబ్బందితో పాటు, వ్యయ భారం పడుతుందని, కొన్ని సందర్భంల లో పరీక్షలు రాసి వచ్చే సమయంలో విద్యార్థులు ఆక్సిడెంట్లు అయినా సంఘటనలు ఎన్నో ఉన్నాయని విద్యార్థులు అంటున్నారు. యూనివర్సిటీ అధికారులను సంబంధిత విషయంపై రాజకీయ నాయకులు, విద్యార్థి నాయకులు మా జిల్లాలో దూర విద్యా కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యను అందించండి అంటే మీ జిల్లా మా యూనివర్సిటీ పరిధిలో లేదంటూ విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారు. యూజీసీ అనుమతిస్తే యూనివర్సిటీ అధికారులు సమాధానం ఇస్తున్నారు. అసలు దూరవిద్య అంటే ఏంటి: దూరవిద్య ఒక చక్కటి వరము లాంటిది విద్యార్థులకు మహిళలు, ఉద్యోగస్తులు, గృహిణిలు, పేద విద్యార్థులు, గ్రామీణ విద్యార్థులు ఇంటి దగ్గర ఉండి విద్యను అభ్యసించేవారు. యూనివర్సిటీలు వివిధ ప్రాంతాలలో దూరవిద్య కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. దూరవిద్య కేంద్రాల ద్వారా విద్యను అభ్యసించి ఎంతోమంది ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యార్థులు ఉన్నారు. ప్రస్తుతము యూజీసీ తీసుకొచ్చిన కొత్త నిబంధనలతో పేద విద్యార్థులు, గ్రామీణ విద్యార్థులు, ఉద్యోగస్తులు, ముఖ్యంగా వికలాంగులు, గృహిణిలు విద్యకు దూరమవుతున్నారు. ఉద్యోగస్తులు తమ ఉన్నచోటనే ఉద్యోగం చేసుకుంటూ దగ్గర్లో ఉన్న కేంద్రాల్లో చదువుకుంటూ ప్రమోషన్ల కొరకు పరీక్షలు రాస్తారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో వీరందరికీ దూరవిద్య బహుదూరం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వము యూజీసీతో చర్చలు, నుండి150 కిలోమీటర్ల దూరం వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. కొందరు విద్యార్థులకు, ఆర్థిక, దూరభారంతో , చదువును మధ్యలో ఆపేసి కూలి పనికి వెళ్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దూరవిద్య కేంద్రాలను రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాలని విద్యార్థులు మేధావులు కోరుకుంటున్నారు.



సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది. మన ప్రాంత విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు అన్న విషయం అధికారులకు వివరించాను వారు సానుకూలంగా స్పందించారు. అతి త్వరలోనే రామగుండం నియోజవర్గంలో కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య అధ్యయన కేంద్రం తిరిగి ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తాను.



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గత 25 సంవత్సరాల నుండి కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య అధ్యయన కేంద్రం కొనసాగుతుంది. కానీ ఈ మధ్యకాలంలో యూజీసీ నిబంధనలతో కేయూ అధికారులు దూర విద్యా కేంద్రాలను ఎత్తివేయడం వలన ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు చాలామంది విద్యకు దూరమవుతున్నారు. శాతవాహన యూనివర్సిటీలో డిస్టెన్స్ విధానం లేదు కనుక ఆ యూనివర్సిటీ నడిపించేంతవరకు కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య అధ్యయన కేంద్రం యధావిధిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొనసాగించాలని విద్యార్థులు, మేధావులు రాజకీయ నాయకులు అంటున్నారు. మధ్యల దినేష్.







హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: కూక ట్పల్లి లోని నల్ల చెరువు పార్క్ కు నిత్యం వంద లాది మంది వ్యాయామం నిమిత్తం వస్తూ ఉంటారు, వారి ఆరోగ్య రీత్య శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్ వారు గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమే కాకుండా,హాస్పిటల్ సి ఇ ఓ కిషోర్ కుమార్, గుండె వైద్య నిపుణులు డా.వి.ఎస్. రామచంద్ర, సుమారు 10 లక్షల రూపాయల విలువైన రెండు బి పి ఆటోమేటిక్ చెకప్ మిషన్స్ విరాళంగా ఇవ్వ డం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్పల్లి నియోజక వర్గం ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు,121 డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొని ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# కమలంలో కొత్త కయ్యం...





హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: తెలంగాణ బీజేపీలో జిల్లా అధ్యక్షుల నియామకం రచ్చకు దారి తీస్తోంది. ఇప్పటివరకు 23 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించారు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి. అయితే పలు జిల్లా అధ్యక్షుల ఎంపిక పార్టీలో అసంతృప్తులకు దారి తీస్తోంది. తాము సూచించినవారికి కాకుండా మరో నేతకు అవకాశం ఇచ్చి..తమకు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు చెప్పిన వారికి కాకుండా వేరే వారికి ఎలా బాధ్యతలు కట్టబెడతారని ప్రశ్నిస్తున్నారు నేతలు.పార్టీ కోసం కష్టపడిన వారికి కాకుండా..ఎవరికి పడితే వారికి జిల్లా అధ్యక్ష పోస్ట్ ఇచ్చారని గరం గరం అవుతున్నారు పలువురు నేతలు. కొన్ని చోట్ల స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు చెప్పినవారికి మాత్రమే మండల, జిల్లా అధ్యక్ష పదవులు ఇచ్చింది బీజేపీ స్టేట్ హైకమాండ్. మరికొన్ని జిల్లాల్లో మాత్రం లోకల్ లీడర్ల ఓపీనియన్‌ను లెక్కలోకి తీసుకోలేదట. ఇక కొందరు నేతలు ఎమ్మెల్సీ టికెట్ ఆశిస్తే అదీ దక్కకా..జిల్లా అధ్యక్ష పదవి కూడా ఇవ్వకపోవడంతో ఆగ్రహంతో రగిలిపోతున్నారట. ఒకే ఇంట్లో రెండు పోస్టులు ఇవ్వడంపై కూడా పలువురు నేతలు మండిపడుతున్నారట.ఇక ఎమ్మెల్యే రాజాసింగ్ విడుదల చేసిన ఆడియో పార్టీలో సంచలనంగా మారింది. రాజాసింగ్ అంటే హిందుత్వం, హిందుత్వం అంటే రాజాసింగ్ అన్న బ్రాండ్ ఉంది. ఆయన రాష్ట్రంలోనే కాకుండా పలు రాష్ట్రాల్లో జరిగే హిందువుల సమావేశాల్లో పాల్గొంటారు. జాతీయ స్థాయిలో సంఘ్‌లో ఆయనకు మంచి గుర్తింపు ఉంది. అలాంటి నేత నియోజకవర్గంలోనే సొంత పార్టీ నేతలు మరో వర్గాన్ని తయారు చేసే పనిలో పడ్డారన్న గుసగుసలు వినబడుతున్నాయి.గోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా ఉమా మహేందర్‌ను ప్రకటిస్తారంటూ ముందుగా లీకులు వచ్చాయి. దీనిని రాజాసింగ్ వ్యతిరేకించడంతో 10రోజులు పాటు జిల్లా అధ్యక్షుడి పేరు ప్రకటనను వాయిదా వేశారు. ఆ తర్వాత ఉమా మహేందర్ పేరునే గోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించడంతో రాజాసింగ్ బరస్ట్ అయిపోయారు. వెంటనే ఒక ఆడియో రిలీజ్ చేసిన రాజాసింగ్ పార్టీకి తన అవసరం లేదనుకుంటే నో ప్రాబ్లమ్..తాను ఏం చేయాలో అది చేస్తానంటూ హెచ్చరికలు జారీ చేశారుగోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా తాను సూచించిన వ్యక్తి పేరు కాకుండా వేరే వ్యక్తిని ప్రకటించడంతో రాజాసింగ్ రాష్ట్ర నాయకత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు సన్నిహితుల దగ్గర తన ఆవేదన చెప్పుకున్నారట. పార్టీలో చేరినప్పటి నుంచి ఓ వైపు ఎంఐఎంతో మరోవైపు సొంత పార్టీ నేతలతో పోరాటం చేస్తున్నానని బాధపడుతున్నారట. ఈ మధ్య పార్టీలో వేధింపులు మరీ ఎక్కువ అయ్యాయని మధనపడుతున్నట్టు ఆయన సన్నిహితులు చెబుతున్నారు.రాజాసింగ్ రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమైనట్లు టాక్. పార్టీలో కొంతమంది బ్రోకరిజం చేస్తున్నారని..తన సన్నిహితుల దగ్గర బాధను చెప్పుకున్నారట రాజాసింగ్. గోల్కొండ జల్లా బీజేపీ అధ్యక్ష పదవి బీసీ లేదా ఎస్సీకి ఇవ్వాలని తాను సూచిస్తే..ఎంఐఎం పార్టీలో తిరిగే వ్యక్తికి ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు రాజాసింగ్.రాష్ట్ర బీజేపీలోని ఓ అగ్రనాయకుడికి ఫోన్ చేసి జిల్లా అధ్యక్ష నియామకంపై ఆరా తీశారట రాజాసింగ్. సదరు నేత తనకు తెలియకుండానే ఇది జరిగిందని నిర్లక్ష్యమైన సమాధానం ఇచ్చారట. దాంతో ఇప్పటికే ఎంఐఎం, కాంగ్రెస్‌తో యుద్ధం చేస్తున్నానని..రాష్ట్ర నాయకత్వంతో వేధింపులకు గురి అవుతున్నానని మరింత ఆవేదన చెందుతున్నారట రాజాసింగ్.తన నియోజక వర్గంలో కూడా పుల్లలు పెడితే పార్టీకి రిజైన్ చేసేందుకు కూడా వెనకాడబోనని తనకు అత్యంత సన్నిహితంగా ఉండే ఓ పార్టీ నేతకు చెప్పినట్టు సమాచారం. జిల్లా అధ్యక్షుడిని మార్చేందుకు రాష్ట్ర అధ్యక్షుడికి రెండు రోజుల సమయం ఇస్తానని..ఒక వేళ మార్చకపోతే తానేంటో చూపిస్తానని రాజాసింగ్ అనడం పార్టీలో కలకలం రేపుతోంది. తాను మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్నానని..17న తిరిగి వచ్చిన తర్వాత తన భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని ఆయన చెప్పినట్లు సమాచారం.ఇదంతా ఇలా ఉంటే మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రఘునాథరావు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ ఆశించారు. ఆయనకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వకపోగా జిల్లా అధ్యక్ష బాధ్యతల నుంచి కూడా తప్పించారు. కానీ మరో బీజేపీ నేత అంజిరెడ్డికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించారు. అంతేకాదు అంజిరెడ్డి భార్య గోదావరిని సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా నియమించడం రాష్ట్ర బీజేపీలో చర్చనీయాంశంగా మారింది.బీజేపీ కుటుంబ పార్టీ కాదని చెప్పుకునే మనం..ఒకే ఇంట్లో ఇద్దరికి అవకాశాలు ఇవ్వడమేంటని సొంత పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారట. అసలు మెదక్ జిల్లా ప్రజలకే పెద్దగా పరిచయం లేని అంజిరెడ్డిని నాలుగు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం ఏంటో అర్థం కావడం లేదంటున్నారట నేతలు. పైగా అంజిరెడ్డి సతీమణికి సంగారెడ్డి జిల్లా బాధ్యతలు అప్పగించడం కూడా చాలా మంది నేతలకు మింగుడు పడటం లేదట. ఓవైపు మెదక్ ఎంపీగా ఉన్న రఘునందన్‌రావుతో అంజిరెడ్డికి ఎప్పటినుంచో గ్యాప్ ఉందట.కొత్తగా కేంద్ర మంత్రి బండిసంజయ్‌తో కూడా అంజిరెడ్డికి పొసగడ లేదన్న టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఏరికోరి మరీ అంజిరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పెట్టడం వెనుక అంతర్యమేంటని కమలం పార్టీ నేతలనే గుసగుసలు పెట్టుకుంటున్నారు. స్థానికంగా ఉన్న ఓ కీలక ప్రజాప్రతినిధి వ్యతిరేకించినప్పటికీ గోదావరికి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం కూడా చర్చకు దారి తీస్తోంది.మరోవైపు పెద్దపల్లి, భువనగిరి జిల్లా అధ్యక్షుల నియామకం కూడా పార్టీలో అంతర్గతంగా పోరుకు దారితీసాయి. మరోవైపు షాద్‌నగర్ జిల్లా అధ్యక్ష పదవి విషయంలో ఎంపీ డీకే అరుణ, రంగారెడ్డి అధ్యక్ష పదవి విషయంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కూడా అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. తాను ఐదు పేర్లు సూచిస్తే పట్టించుకోకుండా ఆరో వ్యక్తి వైపు మొగ్గు చూపడంతో కొండా కోపంగా ఉన్నారని టాక్.అయితే మిగతా నేతల సంగతి ఎట్లున్నా..రాజాసింగ్ రూటే సెపరేట్. ఆయన ఇప్పటికే పలుసార్లు రాష్ట్ర బీజేపీ నాయకుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈసారి కాస్త బరస్ట్ అయిన రాజాసింగ్ తన దారి తాను చూసుకుంటారా లేక అధిష్టానం ఆయన డిమాండ్‌కు లొంగుతుందా అనేది వేచి చూడాలి మరి.

## కాంటి పరీక్ష శిబిరాన్ని సందర్శించి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటరమణ



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటరమణ పిల్లలకు ఆర్‌బిఎస్‌కే టీమ్ ల ద్వారా జిల్లా ప్రధాన ఆసుపత్రి లో నిర్వహిస్తున్న, కాంటి పరీక్ష శిబిరంను సందర్శిం చి, స్కూల్ విద్యార్థులతో మాట్లాడరు. ఎం సి డి కేంద్రాన్ని సందర్శించి, రికార్డులను పరిశీలించి, అక్కడ సిబ్బందితో రోగులకు మందులను అందించాలని తెలియజేశారు. అదే విధంగా ఎన్ సి డి రోగులతో వారికి అందుతున్న సేవలు మందుల యొక్క వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్, డా. వీర రెడ్డి ఆర్.బి ఎస్.కె ఇంచార్జ డా. సజీధా అతహరి పీవో ఎం సి హెచ్ డా. సనా జవేరియా పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు..



జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని చిట్యాల, మొగుళ్లపల్లి, రేగొండ, భూపాలపల్లి, మహాముత్తారం, మహాదేవపూర్ మండాలల్లో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. పటాకలు కాల్చుతూ జై బీఆర్ఎస్ , జై కేసీఆర్, అంటూ నినాదించారు.చిట్యాల మండల కేంద్రంలోని చిట్యాల సివిల్ దవఖానాలో రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ మాట్లాడారు..రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. భగవంతుడి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్తూరి రాజిరెడ్డి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు మండల యూత్ అధ్యక్షులు టౌటం నవీన్ మహిళా అధ్యక్షురాలు ఈర్ల మల్లక్క శ్రీదేవి ఎరుకొండ రాజేందర్ మడికొండ రవీందర్ రావు కట్రేవుల కుమార్ సాద మల్లయ్య నాగరాజు పాండ్రాల విరాస్వామి చిలుముల రమణ చారి దుదిపాల తిరుపతి రెడ్డి పెరుమడ్ల రవీందర్ ఏరుకొండ రఘు వెంకట్ నాయక్ పల్లే శశిధర్ రెడ్డి దామర రాజు రాకేష్ భానోత్ శ్రీనివాస్ నాయక్ పోషాల రాజు నరేష్ మొగిలి కట్టేకొల్ల పెద్ద రాజు సాదా రాజు కుస ప్రశాంత్ కట్కూరి రాజేందర్ అశోక్ ప్రశాంత్ పార్టీ నాయకులు మహిళా నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ (రామగిరి మండలం) మరియు రేకుర్తి కంటి హాస్పిటల్ కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ సహకారంతో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 150 మంది పాల్గొనగా టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి 65 మందిని ఆపరేషన్ కోసం ఎంపిక చేయగా వారిని ఉచిత బస్ సౌకర్యం కల్పించి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని , భవిష్యత్తులో మరిన్ని కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి కంటి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి,సురేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, పరంకుశం శ్రీనివాస చారి, నూక రమేష్, కలవచర్ల మాజీ సర్పంచ్ బొల్లవరం భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### రెండో సినిమా పాన్ ఇండియా హీరోతో

# దూసుకెళ్తున్న ప్రీతి ముకుందన్



టాలీవుడ్ ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. అలా టాలీవుడ్కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్ ను ప్రారంభించింది. ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.






# మరో ఘనతను దక్కించుకున్న అలియాభట్



బాలీవుడ్ క్యూట్ బ్యూటీ అలియాభట్కు మరో ఘనత సాధించింది. ఇన్స్టాగ్రామ్లో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిభావంతమైన హీరోయిన్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ ప్లాట్ఫామ్ హైప్ ఆడిటర్ తాజాగా విడుదల చేసిన నివేదికలో అలియా సెకెండ్ ప్లేస్ సొంతం చేసుకుంది. జెన్నిఫర్ లోపెజ్ వంటి అంతర్జాతీయ నాయికలను వెనక్కినెట్టి అలియా టాప్లో ఉండడం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా అభిమానులు ఆమెను విష్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అలియాకు ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే! ఇన్స్టాగ్రామ్లో ఆమెను 8 కోట్ల మందికి పైగా ఫాలో అవుతున్నారు. ఎప్పుడూ తన సినిమా, వ్యక్తిగత విశేషాలను అలియా ఫ్యాన్స్తో పంచుకుంటుంటారు. ఫొటోషూట్లతో ఆకట్టుకుంటారు. గతేడాది కూడా టైమ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన '100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఆఫ్ 2024' జాబితాలోనూ చోటు దక్కించుకుంది అలియా. గత ఏడాది ఆమె 'జిగ్రా'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ చిత్రం మిశ్రమ ఫలితాలకు పరిమితమైంది. తాజాగా అలియాకు సంబంధించిన వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రభాస్, హనురాఘవపూడి కాంబినేషన్లో రానున్న ఫౌజీ సినిమాలో అలియా యువరాణి పాత్రలో కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. నాగ్ అశ్విన్ సినిమాలోనూ ఆమె నటించనున్నట్లు వారలు వస్తున్నాయి. ఈ వార్తలో ఎంత వరకు నిజం ఉంది అనేది అధికారిక ప్రకటన వస్తే తప్ప తెలియదు.

# అల్లు అర్జున్.. త్రివిక్రమ్ ప్రాజెక్ట్ కోసం వెయిటింగ్



'పుష్ప-2' చిత్రంతో ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాశాడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం వరల్డ్ వైడ్గా రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ ప్రాజెక్ట్ తర్వాత అల్లు అర్జున్ ఏ సినిమా చేయబోతున్నాడంటూ అటు ఫ్యాన్స్తో పాటు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ త్రివిక్రమ్తో సినిమా చేయబోతున్నట్లు వార్తలు బయటకి వచ్చాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ ఓకే అవ్వగా.. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అయితే ప్రాజెక్ట్కు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు తమిళ నటుడు సముద్రఖని. ఈ ప్రాజెక్ట్కు సంబంధించి అన్నయ్య(త్రివిక్రమ్) దగ్గరినుంచి నాకు సందేశం వచ్చింది. త్వరలోనే అన్ని వివరాలను చిత్రబృందం వెల్లడిస్తుందంటూ సముద్రఖని వెల్లడించాడు. సోషియో, మైథలాజికల్ జానర్లో రాబోతున్న ఈ ప్రాజెక్ట్లో శివుడి తనయుడు కార్తికేయుడి పాత్రలో అల్లు అర్జున్ కనిపిస్తారని సమాచారం. భారతీయ పురాణాలను నేటి సాంఘిక అంశాలకు ముడిపెట్టి దర్శకుడు త్రివిక్రమ్ స్క్రిప్ట్ను సిద్ధం చేస్తున్నారని తెలిసింది.

# 24న 'కొల్లగొట్టినాదిరో' పాట విడుదల



పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. మొదట్లో 50 శాతం వరకూ క్రిష్ దర్శకత్వం వహించగా మిగిలిన భాగాన్ని జ్యోతికృష్ణ తెరకెక్కిస్తున్నారు. ఎఎం రత్నం సమర్పణలో ఎ.దయాకర్రావు నిర్మిస్తున్నారు. బాబిడియోల్ విలన్. ఇప్పటికే మొదటి పాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది. రెండోపాట 'కొల్లగొట్టినాదిరో..' ఈనెల 24న విడుదల చేయనున్నట్లుగా ప్రేమికుల రోజు సందర్భంగా ప్రకటించింది. ఈ మేరకు పోస్టర్ను విడుదల చేసింది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో పవన్ యోధుడిగా కనిపించనున్నారు. పంచమి అనే యువరాణిగా నిధి కనువిందు చేయనుంది. రెండు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతోంది.మొదటి పార్ట్ స్వోర్డ్ వర్సెస్పిరిట్ పేరుతో మార్చి 28న విడుదల చేయనున్నారు. ఎంఎం కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్లో అయోమయ పరిస్థితులు ?



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 17: తెలంగాణలో కాంగ్రెస్ శ్రేణులను ఏకతాటిపైకి తేవడం, ప్రభుత్వంతో సమన్వయం చేయడంలో కాంగ్రెస్ వ్యవహారాల రాష్ట్ర ఇన్ఛార్జి దీపాదాస్ మున్షీ పూర్తిగా విఫలం అయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ఆమె పెద్దగా ప్రభావం చూపలేకపోయార. అలాగే పార్టీ శ్రేణులు కలసి నడిచేలా చేయలేకపోయారన్న అపవాదు ఉంది. ఈ క్రమంలో అనూహ్యంగా అమెను మార్చారు. ఆమె స్థానంలో మీనాక్షి నటరాజన్ ను నియిమించారు. నిజానికి ఇది ఊహించని పరిణామం. ఇకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో మునిగిందంటూ విమర్శలు చేస్తున్న సిఎం రేంవత్ , మంత్రులు తమ హయాంలో జరుగుతున్న అవినీతి గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అందకే అవినీతి విషయంలో కూడా ప్రభుత్వంపై విమర్శలు మొదలయ్యాయి. కొంత మంది మంత్రులు ఒంటెద్దు పోకడలతో ఉన్నారు. ఇలాంటి వారిని మందలించి దారికితేవడంలో దీపాదాస్ మున్షీ విఫలం అయ్యారు. అలాగే ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని కొందరు శాసనసభ్యులు వాపోతున్నారు. వారు ప్రత్యేకంగా గ్రూప్ మీటింగ్లు పెట్టుకుంటున్నారు. ఎమ్మెల్యేలలో నెలకొన్న ఈ భావన అసంతృప్తికి దారి తీయకముందే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మేల్కొనడం మంచిది. అందుకే ముందుగా దీపాదాస్పై వేటు పడిందన్న విమర్శా ఉంది. పార్టీ ఫండ్ కోసం తెలంగాణపై ఆధారపడుతున్న కాంగ్రెస్ అధిష్ఠానం ప్రభుత్వ పనితీరు మెరుగుకు మార్గదర్శనం చేయలేని పరిస్థితిలో ఉంది. కర్ణాటక కాంగ్రెస్ నాయకులు చేతులెత్తేయడంతో ప్రతి అవసరానికీ కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై ఆధారపడుతోంది. ఈ కారణంగా ప్రభుత్వంలో అవినీతి పెరగడానికి ఆస్కారం ఏర్పడుతోంది. ఈ క్రమంలోనే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీని మార్చడం ద్వారా కాంగ్రెస్ అధిష్ఠానం వ్యతిరేక సందేశం ఇచ్చిందని అంటున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్న భావన విస్తృతంగా ఉంది. ఈ కారణంగా ఎన్నికల ఫలితాల తర్వాత డీలా పడిపోయిన భారత రాష్ట్ర సమితిలో భవిష్యత్తుపై ఆశలు చిగురిస్తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడే ప్రమాదం పొంచి ఉండటం కూడా రేవంత్ సర్కార్కు సవాలు కానుంది. సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పును ఇస్తుందో అన్న ఆసక్తి నెలకొంది. తమకు అనుకూలంగా తీర్పు వస్తుందన్న భరోసాలో బిఆర్ఎస్ ఉంది. సుప్రీం తీర్పు వల్ల ఉప ఎన్నికలు వస్తే ఫలితం ఎలా ఉంటుందోనన్న బెంగ పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలలో ఉంది. ఈ కారణంగా వారిలో కొందరు సొంతగూటికి చేరే ఆలోచన చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే రేవంత్ సర్కార్కు నైతికంగా దెబ్బ తినగలదు.. కేటిఆర్ పదేపదే చెబుతున్నట్లుగా ప్రజలు బిఆర్ఎస్ పాలనకోసం ఎదురుచూడడం లేదుగానీ, కాంగ్రెస్ ప్రభుత్వంపై మాత్రం పెదవి విరుస్తున్నారు. ఇకపోతే ఎదురుదాడి చేసే క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న విమర్శలు లేదా వ్యాఖ్యలు లేనిపోని అనర్థాలను తీసుకుని వస్తున్నాయి.



# ఆ రోజుకోసం ఎదురుచూస్తున్నా



ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని కోరికను బయటపెట్టేసింది సహజనటి సాయిపల్లవి. ఆమెకు జాతీయ అవార్డు అందుకోవాలని ఎంతో ఆశగా ఉందట. దానికి బలమైన కారణం కూడా ఉందట. ఆ విషయం గురించి ఆమె మాట్లాడుతూ 'పెళ్లప్పుడు కట్టుకోమని మా మామ్మ నాకు ఓ చీర ఇచ్చింది. అప్పుడు నాకు 21ఏళ్లు. అప్పటికింకా నేను సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వలేదు. అసలు ఆ ఆలోచనే లేదు. పెళ్లి చేసుకునేటప్పుడు కట్టుకుందామని ఆ చీర దాచుకున్నాను. కొనేళ్లకు అనుకోకుండా 'ప్రేమమ్'తో నటిని అయ్యాను. 'ఫిదా'తో మంచి పేరొచ్చింది. ఏదో ఒక రోజు తప్పకుండా ఒక ప్రతిష్టాత్మక అవార్డు కూడా అందుకుంటాననే నమ్మకం వచ్చింది. అందుకే.. జాతీయ అవార్డు అనేది నిజంగా నాకొస్తే.. అప్పుడు మా మామ్మ ఇచ్చిన చీర కట్టుకొని ఆ అవార్డు అందుకోవాలి అని నిశ్చయించుకున్నా. నిజంగా అవార్డు వచ్చినా, రాకపోయినా.. ఆ చీర ధరించే వరకూ ఆ ఒత్తిడి మాత్రం నన్ను వదలదు.' అంటూ చెప్పుకొచ్చింది సాయిపల్లవి. నిజానిక్కూడా ఈ దఫా సాయిపల్లవికి నేషనల్ అవార్డు పక్కా అని పలువురి అభిప్రాయం. 'అమరన్'లోని ఆమె నటనకు తప్పకుండా అవార్డు వస్తుందని చాలామంది నమ్ముతున్నారు. అదే జరిగితే సాయిపల్లవి ఒత్తిడీ తీరుతుంది. అభిమానుల ఆకాంక్షా నెరవేరుతుంది.

# వందకోట్లు దాటేసిన తండేల్

అక్కినేని నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో బన్నీవాసు నిర్మించిన చిత్రం 'తండేల్'. అల్లు అరవింద్ సమర్పణలో ఈ నెల 7న విడుదలైన ఈ సినిమా వందకోట్ల క్లబ్లోకి చేరినందుకు చిత్రబృందం ఆనందం వ్యక్తం చేసింది. అక్కినేని నాగచైతన్య కెరీర్లో తొలి వందకోట్ల సినిమాగా ఇది నిలిచిందని ఆదివారం మేకర్స్ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. 'అన్-సీజన్లో విడుదలైనప్పటికీ, ఆదివారాలు తప్ప సెలవులు లేనప్పటికీ, హెచ్డీ వెర్షన్ తొలిరోజే లీకైనప్పటికీ.. ఆవేమీ 'తండేల్'పై ప్రభావం చూపించలేకపోయాయి. సెకండ్ వీకెండ్ ముగియక ముందే వందకోట్లకు పైగా వసూళ్లు సాధించింది. డొమస్టిక్ మార్కెట్లోనే కాక, తెలుగు రాష్ట్రాల్లోని డిస్ట్రిబ్యూటర్స్కు కూడా 'తండేల్' లాభదాయకమైన వెంచర్ అయ్యింది. ఇప్పటికే బ్రేక్ ఈవెన్ అయి, లాభాల బాటలో పయనిస్తుంది. ఇంతటి విజయానికి కారకులైన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని మేకర్స్ ప్రకటనలో పేర్కొన్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.